17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 24 మే 2024 | పేజీలు 8

# గంగమ్మ హుండీ ఆదాయం రూ.37.05 లక్షలు



– ఆలయ ఈఓ కే.మమత

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీతాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో చేపట్టిన హుండీ లెక్కింపు ద్వారా రూ.37 లక్షల, 5 వేల, 178లు లభించినట్లు ఆలయ ఈఓ కే.మమత తెలిపారు. ఈ మేరకు గురువారం గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు చేపట్టారు. నగదు ఆదాయంతో పాటు 13 గ్రాముల 300 మిల్లీ గ్రాముల బంగారం, వెండి 105 గ్రాముల 386 మిల్లి గ్రాములు జాతర కానుకగా లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ, ఈస్ట్ పోలీసులు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, ఆలయ అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

### పెట్రోల్ బంకులు సివిల్ సప్లైస్ స్టాక్ పాయింట్లును

# నిశితంగా పరిశీలించాలి

## జేసీ పి.శ్రీనివాసులు



తహశీల్దార్లు, ఎంపీడీఓలు, డిఆర్ఓలకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎక్కడ కూడా పెట్రోల్, డీజిల్ ఇల్లీగల్‌గా అమ్మకాలు జరగకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఈవోపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, మహిళా పోలీస్‌లతో అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో ఇల్లీగల్‌గా పెట్రోల్ డీజిల్ అమ్మకాల నిషేధంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలె క్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడగాని ఇల్లీగల్‌గా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరగకుండా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ల, ఎంపీడీఓలు ఈవోపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు మహిళా పోలీసులు నిగా పెట్టాలన్నారు. పెట్రోల్ బంకులను ఆర్డీఓలు, తహశీల్దార్లు పరిశీలించి, ఎవరికిగాని క్యాన్స్, బాటిల్స్ డ్రమ్స్‌లో పెట్రోల్, డీజల్ పట్టకూడదన్న సమాచారాన్ని అన్ని పెట్రోల్ బంక్ యజమానులకు తెలియజేయాల న్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువుల స్టాక్ పాయింట్లను పరి శీలించని ఆర్డీఓలు రెండు రోజులలోగా పరిశీలించాలని ఆర్డీఓలను ఆదేశించారు. మండలంలో సగభాగం తహశీల్దార్ల, సగభాగం ఎంపీడీఓలు పెట్రోల్ బంకులను పరిశీలించాలని, అర్బన్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు డిప్యూటీ తహశీల్దార్‌తో కలిసి ఇల్లీగల్‌గా పెట్రోల్ డీజిల్ అమ్మకాలు జరుగుతుంటే గుర్తించి సీజ్ చేయాలని అక్కడున్న స్టాకును పౌర సరఫరాల శాఖకు అందజేయాలన్నారు. గ్రామాల్లోను రోడ్లు ఇరుపక్కల ఇల్లీగల్‌గా పెట్రోల్ డీజిల్ అమ్మకాలపై పంచాయతీ సెక్రటరీలు వీఆర్వోలు మహిళా పోలీసులు పరిశీలించి ఎక్కడైనా ఇల్లీగల్‌గా పెట్రోల్,డీజల్ అమ్మకాలు జరుగుతుంటే వాటిని వెంటనే సీజ్ వారి పై బైడోవర్ కేసులు పెట్టాలన్నారు. కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి పెట్రోల్, డీజిల్ తీసుకొచ్చి ఇక్కడ అధిక రేట్లు

### హింసాత్మక చర్యలను..

# ఉపేక్షించం



- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

- కంట్రోల్ రూంలో సీసీటీవీ కెమెరాలు
- కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు అనుమతి లేదు
- స్ట్రాంగ్ రూంలను ప్రతి రోజూ అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు పరిశీలించే ఏర్పాటు చేశాం
- కఠిన చర్యలు తీసుకుంటాం
- జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కంట్రోల్ రూం నందు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని స్ట్రాంగ్ రూంలను ప్రతి రోజూఅభ్యర్థులు, వారి ఏజెంట్లు పరిశీ లించవచ్చని, స్ట్రాంగ్ రూం లను ప్రతి రోజూ అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు పరిశీలించే ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేం ద్రంలోనికి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు అనుమతి లేదని, హింసాత్మక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు... కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని, కౌంటింగ్ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాజకీయ పార్టీల నాయకులు, పోటీలోని అభ్యర్థుల సమావేశం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ నిర్వహించి మాట్లాడుతూ పోల్డ్ ఈవీఎంలు భద్రపరచిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల నందు కట్టుదిట్టమైన భద్రత నడుమ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం 24x7 పరిశీలనకు సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని

# సజావుగా కౌంటింగ్ ప్రక్రియకు సమాయత్తం

- మాక్ డ్రిల్ ఆపరేషన్‌తో ప్రజలకు అవగాహన
- జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ సమాయత్తం అయిందని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు అన్నారు. ఈ మేరకు గురువారం ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీస్ పెరేడ్ మైదానం మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ రోజున ప్రజలందరూ క్రమశిక్షణతో మెలిగి శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి పరిస్థితులు, సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించడానికి పోలీసులు

మిగతా 2లో



### తిరుమలలో వైభవంగా

# పౌర్ణమి గరుడ సేవ



**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.వాహన సేవలో ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ సేవలు కొనసాగించాలి

– కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆరోగ్యశ్రీ పథకం కింద క్లెయిమ్‌ల జాప్యంపై నెట్‌వర్క్ ఆసుపత్రుల ఆందోళనకు సంబంధించి కింది విధంగా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం కొంత మొత్తంలో క్లెయిమ్‌లను విడుదల చేసింది. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు పథకం కింద ఆరోగ్య సేవలను నిలిపివేస్తే లబ్ధిదారులు ప్రభావితమవుతారు.పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల విడుదలకు సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ హెల్త్‌తో చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నిధులను విడుదల చేయడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. ఎన్నికల కోడ్‌ను పరిగణనలోకి తీసుకుని, ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ సేవలను కొనసాగించాలని

మిగతా 2లో



## నిరాశ్రయులకు అన్నదానం



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గమళ్లపాళెంలో ఉన్న వృద్ధాశ్రమంలో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, రొటేరియన్ పిహెచ్‌ఫ్ డాక్టర్ బి.శ్యామసుందరరావు టుయూరి శ్యామ్ యాదవ్) ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గమళ్ళపాలెంలో ఉన్న యెప్మా సౌజన్యంతో మైఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం లోని నిరాశ్రయలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్, మరియు కేర్ టేకర్ రమేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా మేరుగ జన్మదిన వేడుకలు




**గూడూరు, మేజర్‌న్యూస్:** శాసనమండలి సభ్యులు, విప్ మేరుగ మురళీధర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
సనత్ నగర్‌లోని వైకాపా కార్యాలయంలో మేరుగ మురళీధర్ 57వ జన్మదిన కార్యక్రమం వైస్సార్ పార్టీ నాయుకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. భారీ కేక్స్ కట్ చేసిన నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకుంటూ జై జగన్... జై జై జగన్ అంటూ ఆనందంగా నినాదలు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఆంక్షలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- అర్బన్ సీఐ శ్రీనివాసరెడ్డి**



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడే సంద ర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు గాను నాయుడుపేట పట్టణంలో ఎలాంటి ర్యాలీ లు ఊరేగింపులకు అనుమతులు రద్దు చేశామని, నాయుడుపేట పట్టణ అర్బన్ సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బాణాసంచా విక్రయాలపై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం మేరకు బాణాసంచా విక్రయాలపై నిషేధం విధించిందని కనుక నాయుడుపేట పట్టణ మరియు పరిసర ప్రాంతాలలోని బాణాసంచా విక్రయ కేంద్రాలు బాణాసంచా విక్రయాలను నిలిపివేయాలని, ఆంక్షలు ఉల్లంఘిస్తే అలాంటి వారిపై కఠినకరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు సామాన్య ప్రజానీకం సైతం శాంతి భద్రతలు పరిరక్షించడానికి సహకరించాలని సిఐ శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## పచ్చికాపలం మహాభారత ఉత్సవాలకు శ్రీకారం కోడి



**మహాభారతం ఉత్సవాలకు శ్రీకారం కోడి నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పచ్చికాపలం శ్రీకృష్ణ ద్రౌపతి ధర్మరాజుల ఆలయంలో మహాభారతం ఉత్సవాలకు గురువారం శ్రీకారం కోడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీకారం కోడి కార్యక్రమాన్ని పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయానికి సంబంధించిన గ్రామ పెద్దలు కార్యక్రమానికి హాజరయ్యారు. శ్రీకృష్ణ ద్రౌపదీ ధర్మరాజుల ఉత్సవ విగ్రహాలను గ్రామాల్లో ఊరేగించడానికి తీసుకొని వెళ్లారు. గ్రామాల్లో విగ్రహాల ఊరేగింపు అనంతరం మహాభారతం తిరునాళ్ల మొదలు కానున్నట్లు ఆలయ ధర్మకర్త బండి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంపై అవగాహన

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం గ్రంథాలయంలో జరుగుచున్నటువంటి వేసవి శిక్షణ శిబిరంలో అరికట్ల సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ ,విచ్చేసి విద్యార్థులు బొమ్మలు ఏ విధంగా గీయాలి అని తెలియపరిచినారు. బొమ్మల వేయుటలో మెలకువలు నేర్పించినారు. పొడవు ,వెడల్పు ,ఎత్తు , కొలతలు ప్రమాణంగా తీసుకొని బొమ్మ గీసిన చాలా అందంగా చక్కగా ఏర్పడునని తెలియపరిచినార. పెన్సిల్‌తో బొమ్మ వేసి, దానికి కలర్స్ ,వేస్తే అందంగా తయారవుతుందని తెలియపరిచినారు .రకరకాల బొమ్మలు వేసి , నేర్పించినారు. అందులో భాగంగా నెమలి బొమ్మను వేసి, ఆ బొమ్మ ఎలా గీయాలి అనేటువంటి మెలకువలు విద్యార్థులకు నేర్పించినారు. విద్యార్థులు చిన్నతనము నుండే బొమ్మలు గీయుట , క్రాఫ్ట్ ,మొదలగునవి చేయుట వలన వారిలోని సృజనాత్మకత, చేతి నైపుణ్యత బహిర్గతమవుతుందని హితవు పలికినారు .ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శంకర్ బాబు మరియు రాఘవేంద్ర రాజు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి..)

వాటి పర్యవేక్షణ కంట్రోల్ రూం నుండి చేయడం జరుగుతుందని, స్ట్రాంగ్ రూం వద్ద కేంద్ర సాయుధ బలగాలు ఏర్పాటు చేశామని కౌంటింగ్ హాల్ నందు ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశామని మిగిలినవి కౌంటింగ్ కు నాలుగు రోజుల ముందు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం కలిపి 19017 పోస్టల్ బ్యాలెట్ ఉన్నాయని తెలిపారు. కౌంటింగ్ రోజున పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా వారి కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం ఏడు గంటల కల్లా కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలోకి కౌంటింగ్ రోజున వాహనాల అనుమతి ఉండదని, పార్కింగ్ బయట వైపున సూచించిన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 14 న జరిగిన సంఘటనల దృష్ట్యా భద్రత చర్యలు మరింత కట్టుదిట్టం చేశామని, పోలీసు అధికారులు యూనివర్సిటీ ఎంట్రీ వద్ద తనిఖీ ఏర్పాటు ఉంటుందని, కౌంటింగ్ ఏజెంట్లు లేదా అభ్యర్థులు వారికి ఇవ్వబడిన కౌంటింగ్ గుర్తింపు కార్డును, పాస్ ను తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు వారి ఏజెంట్ల నియామకం కొరకు కౌంటింగ్ అయిదు రోజుల ముందు గానే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈవిఎం ల కౌంటింగ్ ప్రక్రియ 14 టేబుల్ ల ఏర్పాటుతో గూడూరు 21 రౌండ్లు, సూల్లూరుపేట 22, వెంకటగిరి 22, తిరుపతి 20, శ్రీకాళహస్తి 21, సత్యవేడు 20 రౌండ్ల లెక్కింపు ఏర్పాటుతో, పోస్టల్ బ్యాలెట్ 15 టేబుల్ లు మూడు రౌండ్ల లెక్కింపు ఏర్పాటుతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈటిబీపీఎస్ ఇప్పటి వరకు 129 గా ఉన్నాయని, 119- సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఈవీఎం కౌంటింగ్ శ్రీ పద్మావతి పద్మా ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ నందు జరుగుతుందని, అదే పోస్టల్ బ్యాలెట్ శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ తిరుపతి నందు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వివిప్యాట్ స్లిప్పుల రాండమ్ పరిశీలన ఐదు పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి కౌంటింగ్ చివరలో అబ్జర్వర్ సమక్షంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లు లేదా అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చేటప్పుడు పెన్ను, పెన్సిల్, నోట్ ప్యాడ్, 17 సి డూప్లికేట్ కాపీ తెచ్చుకోవచ్చని ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతి లేదని తెలిపారు. స్థలాభావం వలన కౌంటింగ్ కేంద్రంలో సీటింగ్ ఏర్పాటు నిబంధనల మేరకు సహకరించాలని అభ్యర్థులను, ఏజెంట్లను ఈ సందర్భంగా కోరారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులు సహకరించాలని కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఎలాంటి ర్యాలీలు విజయోత్సవ సభలు సమావేశాలు నిర్వహించరాదని, మహిళా విశ్వవిద్యాలయం బయట ఎలాంటి ర్యాలీలు, సభలు నిర్వహించరాదని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల కిషోర్, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిశితంగా పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అమ్ముతున్నారాని అలాంటి వారిపై బైడోవర్ కేసులతో పాటుగా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్‌లకు, సెల్ టవర్స్, పవర్ లూమ్స్ ఆసుపత్రులకు జనరేటర్లకు అవసరం మేరకు వారు సంబందించిన తహశీల్దార్లను సంప్రదించిన ఎడల వారి అవసరాన్ని బట్టి వారికి సంబందితా పెట్రోల్ బ్యాంకులకు లెటర్ ఇవ్వాలని తహశీల్దార్లను ఆదేశించారు.
మండల స్థాయిలో షెడ్యూల్ ప్రకారంగా నిర్వహించే జనరల్ బాడీ సమావేశాలకు సంబంధించి ముందుగానే స్థానిక ఎస్ హెచ్‌ఓలకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీఓలను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి డిఎస్‌ఓ శంకరన్, ఏఎస్‌ఓ. శివరామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ సేవలు కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యర్థించారు.క్లెయిమ్ మొత్తంలో 50% విడుదల చేయవలసిన అవసరాన్ని ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేయాలని ఆసుపత్రుల యాజమాన్యం గౌరవనీయలైన కలెక్టర్‌ని అభ్యర్థించారు.ఈ అభ్యర్థనను హెల్త్-ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేస్తానని నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎండీలకు కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి డా. రాజశేఖర్ రెడ్డి, జిల్లా మేనేజర్ శివకుమార్, సంకల్ప హాస్పిటల్ అధినేత డా. నాగ రాజు డా. అనంత నాగ్, వెంకటరమణ హార్ట్ హాస్పిటల్ యజమాని డా. వెంకట రమణ, సాయి సుధా హాస్పిటల్ యజమాని డా. సుధా రాణి, స్నేహ హాస్పిటల్ యజమాని డా .ఓ.రమేష్, రష్ హాస్పిటల్ డా. శివ కుమార్, అమర హాస్పిటల్ సీఈవో వేణుగోపాల్, రమాదేవి హాస్పిటల్ సీఈవో చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా కౌంటింగ్ ప్రక్రియకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటి నుండే సమాయత్తం అయిఉన్నారు అనే సందేశాన్ని జిల్లా ప్రజలకు ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించామన్నారు. కౌంటింగ్ రోజు అందరూ క్రమశిక్షణతో మెలిగి పోలీస్ వారికి సహకరించి ఎలాంటి ఘటనలు జరగకుండా ఉంటారని ఆశిస్తున్నానని మీడియా ద్వారా తెలియజేశారు. జిల్లాలో 135 సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి పోలీస్ పికెట్లను ఏర్పాటు చేసి, నిరంతరం నిఘా ఉంచామన్నారు. అలాగే 3 మాబ్ కంట్రోల్ టీం లను ఏర్పాటు చేసి, అందులో మొదటి టీం కౌంటింగ్ సెంటర్ వద్ద మోహరించడం జరుగుతుంది, రెండవ టీం ఇన్నర్ కార్డెన్ వద్ద కౌంటింగ్ కేంద్రానికి దాదాపు 500 నుంచి 600 మీటర్ల వరకు తమ ఆధీనంలోకి తీసుకొని మోహరిస్తారని చెప్పారు. మూడవ మాబ్ కంట్రోల్ టీం ను ఔటర్ కార్డెన్ వద్ద అంటే కౌంటింగ్ కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో మోహరించి సమస్య ఆత్మక ప్రాంతాల నుండి కౌంటింగ్ కేంద్రానికి వచ్చే వారిని అవుటర్ కార్డెన్ వద్దనే అదుపు చేస్తారు. అయినా కూడా కొన్ని అనుకోని పరిస్థితులు ఎదురైతే అప్పుడు సమయానుకూలంగా ఎంత తక్కువ సమయంలో ఎక్కువ బలగాలను రంగంలోకి దింపి మూకను అదుపు చేస్తూ, చెదరగొట్టాలనేదే మా ప్రణాళికని వివరించారు. ఓట్ల లెక్కింపు బందోబస్తుకు దాదాపు 1500 మంది పోలీసులు, 2 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు, కొన్ని ఏపీఎస్పీ ప్లటున్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన రౌడీషీటర్లు అనుమానితులను బైండోవర్ హౌస్ అరెస్ట్ వంటివి అవసరమైన మేరకు చేస్తామన్నారు. అలాగే ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా నాకా బందీలు, కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్, ఫ్లాగ్ మార్చ్ వంటివి చేస్తూ తద్వారా ప్రజలు ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవనే హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతిభద్రతలు, శ్రీనివాసరావు సాయుధ దళం, డిఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, రవి మనోహర ఆచారి తిరుపతి, రవీంద్రారెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో పౌర్ణమి సందర్బంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# 40శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతులకు 40% సబ్సిడీతో వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రైతు భరోసా కేంద్రాల్లో అవసరమైన రైతులకు 40% సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు అందిస్తారన్నారు. ప్రస్తుతం నారాయని రకం వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం కార్వేటి నగరం 30 కేజీల బస్తా పూర్తిధర- రూ 2910,సబ్సిడీ రూ- 1164 రైతు ధర- రూ- 1746 మండలంనందు గల అన్ని రైతు భరోసా కేంద్రాలందు వేరుశనగ విత్తనాలు అందుబాటులో గలవు. రైతన్నలు సాధ్యమైనంత త్వరగా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మనవి. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైకాపా నాయకులు

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటిల సురేంద్ర కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 మే 13వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో పోలింగ్ అటు తర్వాత వైసిపి ఎమ్మెల్యేలు నాయకులు పక్కా ప్రణాళికతో ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు భద్రత లేని విధంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటిల సురేంద్ర కుమార్ తెలిపారు. గురువారం చిత్తూరు నగరం లోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటిల సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజల పైన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ,టిడిపి కి ఓటేసిన ఓ టర్లపై మారణ ఆయుధాలతో దాడి చేయడం, ముందున్నడు లేని విధంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరం, ఇందుకు కొందరు పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి వైకాపా నాయకులకు సహకరించడం ప్రియమైన చర్యగా అభివర్ణించారు. దేశంలో ఎక్కడా జరిగనటువంటి హింసాత్మక సంఘటనలు మన రాష్ట్రంలో జరగడం చాలా శోచనీయం. రాష్ట్రంలో ఇప్పుడు ఒక అసాధారణ పరిస్థితి ఏర్పడింది. అదేంటంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు యొక్క ఒత్తిడిలకు, బెదిరింపులకు గురై తాము విధులు నిర్వహించలేమని మెడికల్ లీవు మంజూరు చేయమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వినతులు చేయడం చాలా దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల చరిత్ర లో మాచర్ల, తాడిపత్రి, చంద్రగిరి, నరసరావుపేట, తెనాలి, చాలా నియోజకవర్గాల్లో జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ యొక్క దర్యాప్తు నివేదికను బహిర్గతం చేయాలి అని డిమాండ్ చేయడం చేశారు. సిట్ అధికారుల యొక్క దర్యాప్తు లో 1530 మందిని నిందితులను గుర్తిస్తే కేవలం 140 మందిని మాత్రమే అరెస్టు చేసి పోలీస్ యంత్రాంగం చేతులు దులుపుకున్నారు అని తీవ్రంగా విమర్శించారు. మాచర్ల నియోజకవర్గంలో ప్రజాస్వామ్యంను కాపాడవలసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఈవీఎం ప్యాడ్ ను ధ్వంసం చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి టిడిపి ఏజెంట్ ను, ఒక మహిళను బెదిరించి దాడులు చేసారు, పిన్నెల్లిని రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ఇప్పటికి అరెస్టు చేయకుండా ఉండడం చాలా శోచనీయం, పోలీస్ యంత్రాంగానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కు తలవంపు తెచ్చి పెట్టే విధంగా వ్యవహరిస్తోంది. వెంటనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసి, అతనికి సహకరిస్తున్న, ఎన్నికల అధికారులు పోలీస్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, రామకృష్ణారెడ్డిని ఎన్నికలలో కొనసాగడానికి అనర్హుదిగా ప్రకటించాలని, ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్,చిత్తూరు మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జాఫర్, పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ దేవస్థానంలో ఘనంగా చండీహోమం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు పౌర్ణమి సందర్భంగా గురువారం చండీ హోమం నిర్వహించారు భక్తి శ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోయకొండ పాలకమండలి చైర్మన్ నాగరాజు రెడ్డి కమిటీ సభ్యులు, కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు చండీహోమం మహిమ ను వివరిస్తూ...,చండీహోమం కేవలం ఒక వర్ణం కో ఒక వర్గం కో మాత్రమే కాదు.. అన్ని వర్ణాల వారికి సంబంధించినది. లక్ష్మీ, సరస్వతీ, కాళికాదేవి.. ఈ ముగ్గురు శక్తుల కలయికతో ఏర్పడినదే మహాచండీ.. ఈమె హోమం చేయడంవల్ల సమస్త బాధలు నివారణమవుతాయి. వ్యాపారాలు వృద్ధి చెందుతాయి, శత్రువులు నశిస్తారని, పరప్రయోగాలతో బాధపడేవారు, తరచుగా కుటుంబంలో మరణాలు సంభవిస్తున్నవారు, అకారణంగా కోర్టు కేసులలో ఇరుక్కుంటున్నవారు, ఇంకేమైనా ఇతరత్రా సమస్యలతో బాధపడతున్నవారు చండీహోమాన్ని చేయించుకోవడం వల్ల చండీమాత అనుగ్రహంతో త్వరితగతిని, వాటి నుండి బయటపడతారని.లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటి. లోక కల్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం, సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి, లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని. ఆదితత్త్వాన్ని నేత్రమూర్తిగా భావించి చేసే ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య. అది లలితా పారాయణం, చండీ పారాయణం ..అని రెండు రకాలు. బ్రహ్మాండ పురాణం, దేవీ భాగవతం, లలితాదేవి మహిమలను చెబితే, మార్కండేయ పురాణం చండీ మహత్మ్యాన్ని వివరిస్తుందని అర్చకులు భక్తులకు తెలియజేశారు.



చండీ హోమం

# రేణిగుంట పంచాయతీలో అవినీతిపై చర్యలు తీసుకోవాలి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రేణిగుంట గ్రామపంచాయతీ, అధికారులపై, సర్పంచ్, కొందరు పంచాయతీ పాలక మండల సభ్యులు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారని పంచాయతీ వార్డు సభ్యులు, 15 వార్డు సభ్యుడు ఎం జి రెడ్డి, 1వ వార్డు సభ్యురాలు విజయలక్ష్మి రేణిగుంట ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం ఎంజీ రెడ్డి మాట్లాడుతూ రేణిగుంట మేజర్ పంచాయతీ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో వుండగా, ఎన్నికలు పూర్తయినప్పటికీ రేణిగుంట పంచాయతీ పరిధిలో 24 గంటలూ కొళాయి కనెక్షన్లు పేరుతో ఓటర్లను ప్రభావితం చేస్తూ ప్రైవేటు కొళాయి కనెక్షన్లుకు ప్రజా ప్రతినిధులు లంచాలు తీసుకొని, పంచాయతీ అదాయాన్ని గండికొట్టి, పంచాయతీ కార్యాలయాన్ని అవినీతి కూపంగా మార్చి, పంచాయతీ ఆదాయాన్ని వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు అంటూ ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా పంచాయతీలో వేల రూపాయల్లో పనులు చేసి లక్షల రూపాయలు ఎం. బుక్ లో బిల్లులు పెట్టుకుంటూ పంచాయతీ సొమ్మును కాజేస్తున్నారని రేణిగుంట గ్రామ పంచాయతీలో జరిగిన, జరుగుతున్న అక్రమాలపై జాయింటు కలెక్టరుగారు విచారించి, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.గతంలో ఎన్నికలకు మూడు రోజుల ముందు రాత్రి సమయంలో ఎవరి అనుమతి లేకుండా పాంచాలి నగర్, బుగ్గవీధి, టౌన్, వినాయక నగర్, పత్నికులం, బిస్మిల్లానగర్, పార్క్ రోడ్డు, బాలాజీ కాలనీ మొదలైన ప్రాంతాలలో పాలకవర్గం తీర్మానం లేకుండా టెక్నికల్ అనుమతి లేకుండానే కోడ్ ఉల్లంఘిస్తూ ఏకంగా 24 గంటల కొళాయి కనెక్షన్లు దాదాపుగా 50 మంజూరు చేశారు. వీటిలోపాటు 30 ప్రైవేటు కొళాయి కనెక్షన్లుకు 20 నుండి 50 వేల రూపాయల వరకు లంచాలు తీసుకొని డైరెక్టుగా లైన్ నుండి కొళాయి కనెక్షన్లు ఇస్తూ, వైసిపికి ఓటు వేయాలని ఓటర్లను ప్రభావితం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.



# చేనేత, హస్తకళా ప్రదర్శన ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జీవన్ జ్యోతి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిర్ బైపాస్ రోడ్డులోని డీ మార్ట్ ఎదురుగా ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళా ప్రదర్శనను బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్, గేట్ విద్యాసంస్థల చైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు హాజరై చేనేత, హస్తకళా ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి అద్దం పట్టే చేనేత, హస్తకళలు నేటి ఆధునిక సమాజంలో కనుమరుగవుతున్నాయని తెలిపారు. చేనేత, హస్తకళలే వృత్తిగా జీవించే కళాకారుల దీనపరిస్థితుల నేపథ్యంలో భారతీయ సాంప్రదాయ వస్త్ర, కళలను ప్రోత్సహిస్తూ, కళాకారులను ఆదరిస్తున్న జీవన జ్యోతి రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ నిర్వాహకులు అభినందనీయులన్నారు. ప్రజలందరూ చేనేత, హస్తకళా ప్రదర్శనను తిలకించి భారతీయ సాంప్రదాయ వస్త్రాలు, హస్తకలను ఆదరించాలని కోరారు.. నిర్వాహకుడు అతిన్ కుమార్ జైస్వాల్ మాట్లాడుతూ గురువారం ప్రారంభించిన చేనేత, హస్తకళా ప్రదర్శన ఈనెల 25వ తేదీ వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తయారు చేసిన వస్త్రాలు, హస్తకళలను సరసమైన ధరలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని రకాల వస్త్రాలు, హస్తకళా వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో రాస్ వృద్ధాశ్రమం గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి కుమారుడు భువన్ తేజ్ జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం పండ్లు స్వీట్ కేకు ఏర్పాటు చేయడం జరిగినది వృద్ధాశ్రమంలో వృద్ధులు మధ్యలో కేక్ కట్స్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తేజ్ మంచి ఉన్నత స్థాయికి ఎదిగి ఆయురారోగ్యాలతో ఇలాంటి బర్డేలు చాలా చేసుకోవాలని కోరుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమన్ని వృద్ధాశ్రమంలో జరుగుతామని వారు చెప్పడం జరిగింది.



# స్ట్రాంగ్ రూంల వద్ద అనునిత్యం అప్రమత్తం

**పక్కాగా బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు... జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** స్ట్రాంగ్ రూముల వద్ద అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మురకంబట్టు సమీపంలోని ఎస్.విసెట్‌లో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను,పోస్టల్ బ్యాలెట్, మీడియా సెంటర్ ఏర్పాటు, సిఅండ్ డి స్ట్రాంగ్ రూములను జిల్లా జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 కు కౌంటింగ్ కేంద్రంగా వున్న ఎస్‌వి సెట్‌నులో స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా పరంగా 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. పుంగనూరు, నగరి, జీడి నెల్లూరు, చిత్తూరు, పూతల పట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ పార్లమెంటు నియోజక వర్గాలకు విడివిడిగా కౌంటింగ్‌కు సంబంధించిన చేసిన ఏర్పాట్లును పరిశీలించి పక్కాగా బ్యారికేడింగ్ వ్యవస్థ వుండాలనన్నారు. పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంతో బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్, సి అండ్ డి స్ట్రాంగ్ రూములను జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు రిటర్నింగ్ అధికారి చిన్నయ్య, చిత్తూరు మునిసిపల్ కమిషనర్ అరుణ, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి షణ్ముగం, చిత్తూరు తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**: ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పల్లెల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు గ్రామాల్లో ఉన్న ప్రజలకు హెచ్చరించారు, గురువారం సి రామాపురం,డి రామాపురం, లోకమతపురం, రామచంద్రాపురం ఎస్టీ కాలనీ గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉందందున బాణసంచా కాల్చడం, సంబరాలు జరుపుకోవడం నిషేధమన్నారు. రామ చంద్రపురం మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు, గ్రామాలలో ప్రజలు గుంపులు గుంపులుగా తిరిగితే కఠిన చర్యలు తప్పు అన్నారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ కులశేఖర్, ఏఆర్ అడిషనల్ ఎస్పి శ్రీనివాసులు, డీఎస్పీలు శరత్ రాజ్ కుమార్, రవీంద్రారెడ్డి, ఎస్సై చిరంజీవి కేంద్ర బలగాలు పోలీసులు పాల్గొన్నారు.





# వైభవంగా చెన్నకేశవ స్వామి గరుడోత్సవం

**దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో గరుడ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం ఊరుందూరు గ్రామంలో వెలిసిన వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా నేడు గరుడ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దివ్య క్షేత్రంలో దేవస్థానానికి అనుబంధ దేవాలయం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారికి నేడు గరుడ ఉత్సవం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని ఊరుందూరు గ్రామం గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్ మాలిక్, సబ్ టెంపుల్స్ ఇంచార్జ్ లక్ష్మయ్య, దుర్గాప్రసాద్, వేద పండితులు అర్ధగిరి, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వంరావు. దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఆలయాల ఇంచార్జ్ లక్ష్మయ్య దుర్గాప్రసాద్ దబేదర్ సుధాకర్ గ్రామస్తులు, గ్రామపెద్దలు నీలకంఠ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి,చంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా పెట్రోలు విక్రయిస్తే కఠిన చర్యలు

**పెట్రోల్ బంకులు, దుకాణాదారులకు నోటీసులు జారీ... నగర కమిషనర్ డా. జె.అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో పెట్రోల్ బంకు లు, ఇతర దుకాణాల్లో పెట్రోల్, డీజిల్ లూస్‌గా, క్యాన్లు, బాటిళ్లలో విక్రయించవద్దని నగర కమిషనర్ డా. జె.అరుణ స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నగరం లో 21 పెట్రోల్ బంకులకు బుధవారమే నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. బంకుల్లో ఎక్కడ విడిగా బాటిల్లు, క్యాన్లలో పెట్రోల్, డీజిల్ పట్టరాదని హెచ్చరించారు. నిబంధనలను మీరి నడుచుకుంటే చట్ట ప్రకారం చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. గురువారం నగర పరిధిలోని ఇతర దుకాణాల్లోనూ నగర పాలక రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పెట్రోలు బాటిళ్లు కలిగిన దుకాణాదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు, సదరు పెట్రోల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పెట్రోల్ /డీజిల్‌లను బాటిళ్లలో విక్రయించబోమని సదరు దుకాణదారుల నుంచి డిక్లరేషన్ తీసుకున్నారు. డిక్లరేషన్ అతిక్రమించి పెట్రోల్, డీజిల్ విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# భ్రూణ హత్యలను నివారించండి

**జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పటిష్టంగా అమలు**

**కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జిల్లాలో గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్టమును పట్టిష్టంగా అమలు చేయాలని ఉల్లంఘన చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమేనని ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదని తెలిపారు. గర్భస్థపిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కటినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చున్నారు. జిల్లాలో ప్రతినెల అన్ని స్కానింగ్ కేంద్రాలలో డాక్టర్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం జరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ మరియు ఇతర మోడీఫికేషన్ దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ మార్చాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ చట్టమును అతిక్రమించిన వారికి రూ.50 వేలు జరిమానాతో బాటు 3 సంవత్సరాల కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో 215 స్కానింగ్ సెంటర్స్ ఉన్నాయనీ తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం తెలిసిన వారు 102, 104 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు.

కావున ప్రజలలో గర్భస్థ పిండ లింగనిర్ధారణ చట్టంపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ఓ డా.శ్రీహరి, డిఐఓ శాంతకుమారి, దిశా డి.ఎస్.పి కాటమరాజు, గైనకాలజిస్ట్ డా.మాధవి, పీడియాట్రిస్ట్ డా. కిరిటి, రేడియాలజిస్ట్ డా. నాగేశ్వరరావు, డెమో బాబునెహ్రు రెడ్డి, డిపిఎంఓ శ్రీనివాసరావు ఎన్‌జీఓ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీమేధా గురుదక్షిణామూర్తికి అభిషేకం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ మేధా గురుదక్షిణామూర్తికి గురువారం సందర్భంగా దక్షిణామూర్తి స్వామికి ఆలయ అర్చకులు కరుణా కరన్ గురుకుల్ గురుదక్షిణ మూర్తి స్వామి వారి సన్నిధానం వద్ద కలశ ప్రతిష్ట ఏర్పాటు చేసి వినాయకుని పూజ, కలశ పూజ పలు వైదిక క్రతువులను వైభవంగా నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం గురుదక్షిణామూర్తి స్వామి వారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ్ల జలాలతో స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. తదుపరి దక్షిణామూర్తి స్వామివారికి పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు మరియు స్వర్ణ ఆభరణాలతో శ్రీమేధా గురుదక్షిణామూర్తి స్వామివారిని శోభమయంగా అలంకరించి విశేష పూజలు ధూప దీపనైవేద్యాలు సమర్పించారు. వేద మంత్రాలు మధ్య స్వామివారికి 108 దీపాలు పర్వత హారతి, చక్ర హారతి కుంభ హారతి మహా మంగళహారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# ఘనంగా అగ్ని గుండం వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెలుబల్లి భీమవరం గ్రామల నందు శ్రీశ్రీశ్రీ రుక్మిణి సమేత శ్రీ పాండురంగ స్వామి వారి అనంద అగ్ని గుండం మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రెండు గ్రామాల నందు విధ్యుత్ దీపాలతో అలంకరణ చేశారు.అగ్నిగుండం ప్రవేశం చేయదలచున్న ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొని 9 నది స్నానాలు ఆచరించి గుండ ప్రవేశం చేసారు.అక్కడ ఏర్పాటు చేసిన పండరి భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి.



# అందరి దృష్టి కౌంటింగ్ పైనే..

**- అసలు ఈ ఓట్లను ఎలా లెక్కిస్తారు..**
**- రౌండ్‌లను ఎలా నిర్ణయిస్తారు..?**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రత్యేక కథనం...ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బంధీ ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. చీమచిటుక్కుమన్నా సరే ఇట్టే పసిగట్టేలా మూడెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు సహా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో హై సెక్యూరిటీ కొనసాగుతోంది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల లోపల, బయట సీసీ కెమెరాలు అమర్చి ప్రత్యేక నిఘా ఉంచారు. స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేందుకు ఒకే ఎంట్రీ, ఎగ్జిట్ ఉండేలా ఏర్పాట్లు చేయడంతోపాటు స్ట్రాంగ్ రూంకు డబుల్ లాక్ సిస్టమ్ పెట్టారు. అంతేకాదు, కౌంటింగ్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు షురూ అవుతుంది. కానీ దీనికోసం ముందు నుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మ్నొదలవుతుంది. గం. 8.30ల వరకూ ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు. ఒక నిమిషానికి 3 పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కిస్తారని అంచనాగా ఉంది.

**రౌండ్లను ఎలా నిర్ణయిస్తారు..?** నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను, వాటి పరిధిలో పోలైన ఓట్లు ప్రాతిపాదికన ఎన్ని రౌండ్‌లు కావాలో నిర్ణయం తీసుకుంటారు. ఒక్కో రౌండ్‌కు 30 నిమిషాల సమయం వరకూ పడుతుంది. 14 %-% 15 టేబుళ్లపై లెక్కింపు చేస్తారు. ఒకసారి మొత్తం టేబుళ్లపై ఉన్న ఈవియంల లెక్కింపు పూర్తయితే ఒక రౌండ్ పూర్తయినట్టుగా నిర్ధారిస్తారు.

**వివిప్యాట్ స్లిప్పుల లెక్కింపు ఎలా?..** ఓటింగ్ పట్ల విశ్వాసాన్ని మెరుగుపరచడానికి 2013లో ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్ (వి.వి.పాట్) సిస్టమ్‌ని ఈవియంలకు జోడించారు.వివి ప్లాట్ సిస్టమ్ అభ్యర్థి పేరు, ఎన్నికల చిహ్నాన్ని కలిగి ఉన్న ప్రింటెడ్ పేపర్ స్లిప్‌ను రూపొందిస్తుంది. ఈవీఎంల లెక్కింపు పూర్తయిన అనంతరం వీవీప్యాట్‌ల స్లిప్పుల లెక్కిస్తారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల నెంబర్స్‌ను చీటీలపై రాసి లాటరీ తీస్తారు. ఏయే వీవీ ప్యాట్ స్లిప్పులు లెక్కించాలో లాటరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు. ఈవీఎంల లెక్కింపులో వచ్చిన ఒట్లు వివి పాట్ల స్లిప్‌ల ఓట్లను చూస్తారు. ఏదైనా వ్యత్యాసం ఉంటే మళ్లీ స్లిప్పులను రెండోసారి లెక్కపెడతారు. ఇలా మూడు సార్లు చేస్తారు. అప్పటికీ తేడా వస్తే స్లిప్పులలోని లెక్కనే పరిగణనలోకి వెళ్తుంది. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే.. ఈవీఎంల లెక్కింపుతో అనధికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అర్థమవుతుంది. కానీ వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు పూర్తయ్యే దాకా అధికారికంగా ప్రకటించడం అనేది ఉండదు. ఎన్నికల్లో ఒక రౌండ్ ఫలితాలు ఈసీ అధికారికంగా ప్రకటించాలంటే 30 నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది. రౌండ్ పూర్తి అయిన తర్వాత అన్ని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి. మైక్రో అబ్జార్వర్, కేంద్ర ఎన్నికల పరిశీలకుల సంతకాలు చేయాలి. ఆ తర్వాత ఏవైనా ఈవీఎంలలోని ఓట్లను ఎన్నికల పరిశీలకుడు ఫలితాల రికార్డులతో పరిశీలిస్తారు. ఈవీఎంలలో వచ్చిన ఓట్లు, వీవీ ప్యాట్లలో వచ్చిన ఓట్లు సరిపోవాలి. ఆ తర్వాత ఏజెంట్లు ఎవరికి అభ్యంతరం లేదని చెప్పిన తర్వాత ఆర్వో రౌండ్ ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియలో ఏదైనా అభ్యంతరం ఉంటే ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యం అవుతుంది.

ఓట్ల లెక్కింపు ఇలా ఒకో ఈవీఎంలో వెయ్యి నుంచి 1200 ఓటు ఉంటాయి. రౌండ్ కి 14టేబుల్స్ మీద.. అంటే 14,000 నుంచి 15,000 ఓట్లు తెలుస్తాయి. లక్ష ఓటర్లు ఉంటే 8 నుంచి 10 రౌండ్లలో ఫలితం వస్తుంది. రెండు లక్షలు ఉంటే 16లేదా 20 రౌండ్లలో ఫలితం వెలువడుతుంది. భీమిలి, గాజువాక లాంటి మూడు లక్షల ఓట్లు ఓటర్లు ఉన్న చోట 24 రౌండ్లు ఉండచ్చు.

**ఓట్ల లెక్కింపు బాధ్యత ఎవరిది?..** ఒక నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారి బాధ్యత వహిస్తారు. ఇందులో ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది. రిటర్నింగ్ అధికారి ప్రభుత్వ అధికారి లేదా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రతి నియోజకవర్గానికి భారత ఎన్నికల సంఘం చేత నామినేట్ చేయబడిన స్థానిక అధికారి అయి ఉంటారు.

**కౌంటింగ్ ఎక్కడ జరుగుతుంది?..**

పార్లమెంటరీ నియో జకవర్గానికి సంబంధించి ఓట్లను లెక్కించే స్థలాన్ని రిటర్నింగ్ అధికారి నిర్ణయిస్తారు. కౌంటింగ్ తేదీ, సమయం కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది. ఆదర్శవంతంగా ఒక నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును ఒకే చోట చేయాలి. ప్రాధాన్యంగా ఆ నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయంలో చేయాలి. ఇది రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉంటుందిల. అయితే, ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో సరాసరి 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటాయి. ఈ పరిస్థితిలో రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు ఒకే చోట కానీ, వేర్వేరు స్థానాల్లో కానీ లెక్కింపు జరుగుతుంది.



## రాయితీపై వేరుశనగ విత్తనాలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈ సంవత్సరం ఖరీఫ్ 2024 నందు వ్యవసాయ శాఖ తరపున 40శాతం రాయితీపై వేరుశనగ విత్తన కాయలు గురువారం నుండి పలమనేరు మండలంలోని 12 రైతు భరోసా కేంద్రాల లో పంపిణీ చేయడం జరిగిందన్నారు. పలమనేరు మండలానికి మొత్తం 1035 క్వింటాళ్ల విత్తనాలు రాయితీపై రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంది. ఈకార్యక్రమాన్ని తాసిల్దార్ రంగనాయకు లు ఎంపీడీవో విద్యాసాగర్ రైతులకు అందుబాటులో ఉండి పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ అన్నపూర్ణాదేవి, ఏవో సంధ్యకోరారు.



## గంగమ్మ జాతర హుండీ లెక్కింపు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గత మూడు రోజులుగా జరిగిన గంగమ్మ జాతరలో భాగంగా గురువారం ఉదయం నుండి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈవో కమలాకర్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, తాత్కాలిక కమిటీ చైర్మన్ డిసిసి సుధాకర్ ఆధ్వర్యంలో లెక్కింపు చేయడం జరిగి ంది. ఇందులో 8 లక్షలు, 38వేల 374 రూపాయ లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గతంలో కంటే ఈసారి అధికంగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో ఉన్న గంగవరం మండలంలోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో క్రికెట్‌ను ప్రారంభించినట్లు కళా శాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపడా నికి మూడు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. అనంతపురం, కడప, కర్నూల్, చిత్తూరు తదితర జిల్లాలోని విద్యార్థి, విద్యార్థులు పాల్గొంటారని యువత భవిష్యత్తు కోసం ఈ క్రీడాఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం.రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్.సునీల్ తెలిపారు.




## నానికి కిరణ్ రాయల్ పరామర్శ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్‌రాయల్ పరామ ర్శించారు. గురువారం రఘు నాథ్ రిసార్ట్స్ లోని నాని నివాసానికి వెళ్లి ఆయనను పరామ ర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకు న్నారు. జరిగిన సంఘటనలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో వైసిపి ఆటలు ఇక సాగవని, రాబోయేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వ మేనన్నారు. ఇందులో తెలుగుదేశం పార్టీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, భాను ప్రకాష్‌లు పాల్గొన్నారు.



## బాబు రాజేంద్రప్రసాద్‌కి ఘనస్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవి బాబు రాజేంద్రప్రసాద్‌కు ఘన స్వాగతం లభించింది. శ్రీవారి దర్శ నార్థం గురువారం రేణిగుంట విమా నాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బ రామయ్య పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ యాదవ్, పోకల జనార్ధన్, బాబు, సురేందర్ రాజు ఉన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణే కార్డెన్ అండ్ సెర్చ్ లక్ష్యం

**జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేరనియంత్రణ శాంతి భద్రతలు పరి రక్షణ, అసాంఘిక కార్యక్రమాలను కట్టడి చేయడమే కార్డెన్ అండ్ సెర్చ్ ముఖ్య ఉద్దేశ్య మని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అన్నా రు. ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న నేపథ్య ంలో ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. గురువారం తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇంది రమ్మ గృహాల ప్రాంతంలో తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్‌ని చంద్రగిరి సబ్ డివిజన్ పోలీసులు నిర్వహించి, అనుమానితులను విచారించి సరైన ధ్రువపత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం స్థానికు లతో సమావేశమై ఎన్నికల ఓట్లు లెక్కి ంపు సందర్భంగా సిఆర్పిసి 144 అమ లులో ఉంటుందని, దానిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరి ంచారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్‌లో తిరు పతి రూరల్ సీఐ తమీం మహమ్మద్, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వేరుశనగ విత్తనాలు పంపిణీ



**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో రైతు భరోసా కేంద్రాలలో గురువారం వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మండల వ్యవ సాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ మండలంలో ఈ ఖరీఫ్ 2024 సీజన్‌కి గాను 540 క్వింటల్స్ కే6 విత్తన వేరుశనగ పంపిణీ సబ్సిడిపై రైతు భరోసా కేంద్రాలలో బయోమెట్రిక్ విధానంలో రైతులకు మొబైల్ నంబర్,ఆధార్, పట్టాదారు పాస్ బుక్, 1 బి, జిరాక్స్‌లు తీసుకోని మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు ఒక 30 కేజీల బ్యాగుకు 40 శాతము సబ్సిడీ పోను రూ.1710 చెల్లించవలసి ఉంటుందన్నారు. కావున దయచేసి ఈ అవకాశాన్ని అవసరమైన రైతులు ఉపయోగించుకోవా లని తెలిపారు. అదేవిధంగా విత్తనాలు పొలంలో వేసే ముందుగా రైతులు కచ్చితంగా విత్తన శుద్ధి చేసుకోవా లని, ఎకరాకు 55కిలోల వేరుశనగ విత్తనాలు వేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం అధికారులు, రైతులు, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## సజావుగా కౌంటింగ్ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి

**- స్ట్రాంగ్ రూమ్ పరిశీలనలో ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జూన్ 4న జరిగే కౌంటింగ్‌లో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందు కు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. కౌంటింగ్‌సందర్భంగా తిరుపతిలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గురువారం ఆరణి శ్రీనివాసులు స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూం వద్ద ఐదెంచెల భద్రత కట్టుదిట్టంగా కొనసాగుతోందన్నారు. తిరుపతి నియోజకవర్గంలో పోలింగ్ రోజు ఈవిఎంలు మొరాయించడంతో ఓటర్లు గంటల కొద్ది వేచి చూడాల్సి వచ్చిందని చెప్పారు. కౌంటింగ్ రోజు ఈవిఎంల్లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఎన్నికల సంఘం తీసుకోవాలని కోరారు. పోలింగ్ ఏజెంట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా అధికార యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించి కౌంటి ంగ్‌ను ప్రశాంతంగా ముగిసేలా చూడలన్నారు. ఆయనతోపాటు జనరల్ ఏజెంట్ మహేష్ యాదవ్ పాల్గొన్నారు.



# దాడులకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎస్సై

**మండడంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన ఎస్సై**

**అనుమతి పత్రాలు లేని బైక్‌లు స్వాధీనం**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మండలంలో ఎవరైన దాడులకు గాని, హింసాత్మాక మైన ఘటనల కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు. మండలంలోని చిల్ల కూరు వడ్డిపాలెంలో నాయుడుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగన్‌మోహన్ రావు ఆధ్వర్య ంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించా రు. వారు మాట్లాడుతూ రాబోయే సార్వాత్రిక ఎన్నికల ఫలితాలను పురస్కరించుకొని ప్రజ లందరు పోలీస్ వారికి సహకరించాలని రాజకీయ ప్రలోబాలకులోనై ఎవరైనా అసాం ఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. క్షణిక ఆవేశానికిలోనై గొడవలు పడడం వల్ల వారి పై కేసులు నమోదయిన తర్వాత ఇబ్బంది పడతారన్నారు. 144 సెక్షన్, పోలీసు యాక్ట్ అమలలో ఉన్నందున గ్రామంలోని ప్రజలు నలుగురు వ్యక్తులు కంటే ఎక్కువమంది గుమికూడడం, అనుమతులు లేని సమావేశా లు నిర్వహించడం నిషేధమన్నారు. అనంత రం చిల్లకూరు వడ్డీపాలెంలో అనుమతులు లేని బైకులు స్వాధీనం చేసుకున్నామని వారు తెలిపారు.



## శ్రీకాళహస్తిలో ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు బృందం పర్యటన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు. సత్య వేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ రోడ్లు. భవనాల శాఖ వారు రోడ్లు విస్తరణ, అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా విశాఖ పట్టణం - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో నెలబల్లి-రౌతుసురమల మీదుగా శ్రీకాళహస్తి ఏర్పేడు నుండి పల్లమల వరకు 9.5 కి.మీ పొడవున, 22.5 మీ. వెడల్పుగా ఒకవైపు రెండు వైపుల 45 మీ వెడల్పుతో 4 లైన్ల రోడ్డును విస్తరించేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు బృందం ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులో భాగంగా శ్రీకాళహస్తి నుండి పల్లమల వరకు 9.5 కి.మీ తొట్టంబేడు మండలం పొయ్య గుమ్మడి గుంట గౌడు మాల బుచ్చి నాయుడు కండ్రిగ మండలం కొత్తపాలెం పల్లమాలలలో రోడ్డు వెంబడి నష్టపోయే ఇండ్లను, పంటలను, ప్రభుత్వ ఆస్తులను పర్యటించడం జరిగింది. ఇందులో భాగంగా భూ సేకరణకు సంబందించిన సమస్యలను విషయాలను ప్రజలను, నష్టబోయే కుటుంబాలను అడిగి వారి అభిప్రాయాలను, సలహాలను, సూచనలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రీసీస్ సోషల్ ఎక్స్పెర్ట్ పి దేవరాజు ఆర్ అండ్ బి డిఈ రాంబాబు, ఏఈ గిరీశ్వర్. ఉదయ శంకర్. తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల కోడ్ ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం చైర్మన్ ఆనంగి హరి, వైస్ చైర్మన్లు జయప్రకాష్, శంకర్లు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ పుత్తూరు పురపాలక సంఘంలోని 26వ వార్డులో బివిస్ స్పోర్ట్స్ క్లబ్‌ను నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన గాలి భాను ప్రకాష్ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న ఆయన చేతులు మీదుగా నూతన ప్రారంభోత్సవం చేశారన్నారు. ప్రారంభోత్సవం చేస్తూ పుత్తూరు మున్సిపాలిటీ 23, 26వ వార్డులకు సంబంధించిన చింతలగుంట, వేదవ్యాస స్కూల్ రోడ్డు నందు ఎన్నికల కోర్టుకు విరుద్ధంగా బ్యానర్లు, ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే ప్రశాంతమైన పుత్తూరు నందు విద్వేషాలు, అల్లర్లు సృష్టించేందుకుప్రేరేపిస్తున్నారన్నారు. పుత్తూరు, నగరి నియోజకవర్గంలో విద్వేషాలు, అల్లర్లు జరుగుతాయి కాబట్టి అధికారులు గాలి భాను ప్రకాష్, బివిస్ స్పోర్ట్స్ క్లబ్ యాజమానులు, తెలుగుదేశం పార్టీ పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, నాయకులు యుగంధర్, డివిస్ గణేష్, అశోక్, బివిస్ హరి, షణ్ముఖ రెడ్డి తదితరులుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## పెట్రోల్ బంకులు తనిఖీ చేసిన తహసీల్దార్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలోని పెట్రోల్ బంకులను గురువారం పుత్తూరు తాసిల్దార్ శ్రీనివాసగౌడ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పెట్రోల్ బంకు వద్ద ఎవరికిగాని బాటిల్స్, క్యాన్లో పెట్రోల్ ఇవ్వరాదని పెట్రోల్ బంక్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా లూజ్ పెట్రోల్ అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కెవిఆర్.పురం గ్రామంలో 5 లీటర్ల పెట్రోలు, తిరుమలకుప్పం గ్రామంలో 9 లీటర్ పెట్రోల్, రోడ్డు సైడ్ కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించి సీజ్ చేశారు. ఈ తనిఖీలో విఆర్ఓ దామోదరం పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా మణిసింగ్, శ్రీనివాసులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ టి.శ్రీనివాసులు ఎంపిక య్యారు. తొలుత మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పదవికి ఇద్దరు వ్యక్తులు పోటీ పడగా ఎన్నికలు అనివార్యమయ్యాయి. మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ (ఆంధ్రప్రభ) ఉత్తరాది హరిప్రసాద్ (నేటి దినపత్రిక సూర్య)ల మధ్య పోటీ నెలకొనగా ఎన్నికలు జరిగాయి. మొత్తంలో ఎక్కువ మంది మిఠాయి సుబ్రమణ్యంసింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు (విశాలాంధ్ర) ఉపాధ్యక్షుడిగా కూరపర్తి శ్రీని వాసులు (అంతరాత్మ) గౌరవ అధ్యక్షుడిగా ఐవిం రామ్ కుమార్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా ఆర్ లక్ష్మీ కుమార్ (ఆంధ్రపత్రిక)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నిక అయిన మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ మాట్లాడుతూ చౌడేపల్లి ప్రెస్‌క్లబ్ భవన ఆధునీకరణకు కృషి చేస్తానని సభ్యుల సంక్షేమానికి పాటుపడతా నన్నారు. ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాసులు ప్రసం గిస్తూ ప్రెస్‌క్లబ్ సభ్యులందరూ ఐకమత్యంతో ఉండి చౌడేపల్లి ప్రెస్‌క్లబ్‌కు మంచి పేరు తీసు కొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# నిత్య నడకతో ఆరోగ్యంగా జీవించండి : ఆరణి పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నడకను ప్రజలు దినచర్యగా చేసుకుని తద్వారా పరిపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బైరాగిపట్టెడలోని బాబు జగ్జీవన్ రామ్ పార్క్‌లో గురువారం ఉదయం వాకర్స్‌తో కలిసి నడిచి మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ప్రతి ఒక్కరూ నడకను దినచర్యగా చేసుకోవాలన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు ఆధునిక సమాజంలో మారుతున్న జీవన శైలి కారణంగా ఆహారపు అలవాటు మార్చుకుని తద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఆహారపు అలవాట్ల మార్పులతో ఊబకాయం పెరిగి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నా న్నారు. ఇందులో యువతతో పాటు సీనియర్ సిటిజన్స్ ఉదయపు నడకలో భాగస్వాములయ్యారు. పలువురు వాకర్స్ ఎన్డీఏ కూటమిఅభ్యర్థి ఆరణి శ్రీనివాసులును ఎంతో అప్యాయంగా పలకరించి మాట్లాడారు. ఎన్నికల్లో మీరు గెలిచి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని సీనియర్ సిటిజన్స్ ఆరణి శ్రీనివాసులను ఆశ్వీరదించారు. ఎంతో ఉత్సాహంగా నడిచిన ఆరణి శ్రీనివాసులు కాసేపు జిమ్ కూడా చేశారు. అనంతరం బాబు జగజ్జీవన్‌రామ్ వాకర్స్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్స్‌ను వాకర్స్‌కు పంపిణీ చేశారు. రోజు కనీసం అరగంట పాటు ప్రతిఒక్కరూ నడవాలని, నడక ద్వారా శారీరకంగానే కాకుండా మానసికంగా ధృడత్వం పొందటం వల్ల రోజువారి కార్యక్రమాలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులువుగా చేసుకోవడం సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఉదయగిరి రఘు, లీలాకృష్ణమ నాయుడు, జయరాం, చెంగల్రాయలు, గురవయ్య, సుబ్రమణ్యం, రెడ్డయ్య, జమాల్ వల్లి, కుమారస్వామి నాయుడు, వేణు రాయల్, టిడిపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, గాలి నందా, జనసేన నాయకులు ఆనంద్, వాలమునీ పాల్గొన్నారు.





## నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

### 25 అనుమానిత ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### అర్బన్ సీఐ ఓబులేసు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నేరాల నియంత్రణకి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పుత్తూరు సీఐ ఓబులేసు తెలిపారు. పుత్తూరులోని గేట్ పుత్తూరులో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ రోజు అల్లర్లు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా గేట్ పుత్తూరులో ఇంటింటికి వెళ్లి వాహనాలు తనిఖీలు చేశారు. పుత్తూరు అర్బన్ సిఐ ఓబులేసు ఆధ్వర్యంలో గురువారం తెల్లవారు జామున సుమారు 25 ద్విచక్ర అనుమానిత వాహనాలు స్వాధీనం చేసుకొని అర్బన్ స్టేషన్ కి తరలించారు. ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, మద్యం యొక్క వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతివేగంగా అజాగ్రత్తగా నడవవద్దని కోరారు. ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గేట్ పుత్తూరులో అనుమానిత వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్డాన్ అండ్ సెర్చ్‌లో పట్టుబడిన ద్విచక్ర వాహన యజమానుదారులు వారి వారి వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ పోలీస్ స్టేషన్ నందు చూపించి నిర్భయంగా వారి ద్విచక్ర వాహన తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఇలాంటి వాటికి ఎలాంటి దళారులు ఆశించవద్దని రాజకీయ నాయకుల ద్వారా ఫోన్ చేపించరాదని కోరారు. ఈ తనిఖీలో ఎటువంటి మరణాయుధాలు దొరకలేదని సీఐ ఓబులేసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఎస్సై వెంకట మోహన్, వడమాలపేట ఎస్సై ధర్మారెడ్డి, నారాయణవనం ఎస్సై లక్ష్మీ నారాయణ, కె.వి.పురం ఎస్ఐ రఫీ, 80 మంది పోలీసులు సిబ్బందితో ఈ కార్యక్రమం నిర్వహించారు.



## దేవాదాయ భూముల ఆక్రమణపైన చర్యలు తీసుకోండి

### దేవాదాయ కమిషన్‌కు పిర్యాదు చేసిన కార్డ్స్ సంస్థ అధ్యక్షురాలు వి.గీత

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణం బస్టాండ్ నడిబొడ్డున, బస్టాండ్ వెనకవైపు గోసలకుప్పులికి చెందిన కాశీవిశ్వేశ్వర స్వామి వారి మాన్యం భూములను, చౌడేపల్లి వేణుగోపాల స్వామి మాన్యం భూములను కొందరు రాజకీయ నాయకులు తమ పలుకుబడి ఉపయోగించి, ఆక్రమణ చేసుకొని, విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు. సదరు దేవాదాయ మాన్యం భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. ఈ సమస్యపైన ఒక దళిత విలేకరి దేవాదాయ భూములు ఆక్రమణ విషయంలో వార్తలు రాశాడని అతన్ని ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ మాన్యం భూములు ఆక్రమణలో చౌడేపల్లి నాయకులతో పాటుగా ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కమలాకర్‌రావుకు, అసిస్టెంట్ కమీషనర్ ఏకాంబరంకు భారీగా తత్సంబంధాలు ఉన్నట్లు అర్థమౌతుంది. ఎందుకంటే అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఎన్నిసార్లు ఫోన్ చేసినా గ్రూపు ఆఫ్ టెంపుల్స్ ఇన్స్పెక్టర్ కమలాకర్ రావు గాని, అసిస్టెంట్ కమీషనర్ ఏకాంబరం గాని ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదు. ఆక్రమణదారులు మాకు ఎండోమెంట్ నుండి అన్ని అనుమతులున్నాయ అంటున్నారు. ఐతే సదరు అనుమతులు చూపమంటే చూపడం లేదు. ఆదివారం మాత్రమే అక్రమ నిర్మాణాలను సదరు రాజకీయ నాయకులు దగ్గరుండి పనిచేయిస్తున్నారు. ఎవరైనా ఆ భూమిలోకి వస్తే చంపుతామంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్నటువంటి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఇన్స్పెక్టర్ కమలాకర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ ఏకాంబరం ఇరువురు తమ విధినిర్వహణ సక్రమంగా చేయకుండా అక్రమార్కులకు అండగా ఉంటున్నారు. కనీసం ఈ సంఘటనపై వార్తాకథనాలు స్థానిక పత్రికల్లో వచ్చినప్పుడైనాసదరు వివాద స్థలంలో పర్యటించి ఆక్రమణ దారులను హెచ్చరించాల్సిన అవసరం ఉందా? లేదా? మీరే ఆలోచించండి. ఇన్ని వార్తాకథనాలు వచ్చినా నిమ్మకు నీరెత్తి ఉన్నారంటే వీరు విధి నిర్వహణ సక్రమంగా చేయలేదనే అర్థం. అటువంటప్పుడు ఇటువంటి అధికారులు మాకు అవసరం లేదు. దయచేసి ఇటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ ఆక్ట్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు వి.గీత దేవాదాయ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

**ఆక్రమణకు గురైన భూములు...** 178/1లో 0.10 సెంట్లు,178/2లో 0.21 సెంట్లు, 179/3లో 0.24 సెంట్లు, 180/2లో 1.59 సెంట్లు,,180/8ఎలో 3.94 సెంట్ల భూమి ఆక్రమణకు గురైనది. కావున తక్షణ చర్యలు తీసుకోవాలని దేవాదాయ కమిషనర్‌కు సెంటర్ ఫర్ ఆక్ట్ అండ్ రైట్స్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షురాలు గీత ఫిర్యాదు చేశారు.



శ్రీవారి సేవలో పాల్గొన్న విశాఖ శారదాపీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

# ఈ ఏడాది అందరికీ మంచి జరిగి, రాష్ట్రం మరింత గొప్పగా ఉండాలి

## - శారదాపీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

**తిరుమల మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని శ్రీ విశాఖ శారదాపీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి దర్శించుకున్నారు. గురువారం ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల విశాఖ శారదాపీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ శ్రీ తరిగొండ వెంగమాంబ కీర్తనలు భయటకు తీయడానికి శ్రీ విశాఖ శారదా పీఠం పూర్తిగా సహకారం అందించిందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి గతంలో ఆలయ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఆ కీర్తలను గానం చేయించారని తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు వెంగమాంభ కీర్తనలు అనుచానంగా నాటి వారి కీర్తనల ఆలాపనలు నేటికీ కొనసాగుతున్నాయన్నారు. అమ్మవారి స్వరూపంగా వెంగమాంభ ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. వెంగమాంభ ఉత్సవాలలో పాల్గొని నేడు శ్రీవారిని దర్శించుకున్నానని అన్నారు. ఈ ఏడాది ఎన్నో అద్భుతాలు జరగాలని, ఈ ఏడాది అందరికి మంచి జరిగి, రాష్ట్రం మరింత గొప్పగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నాని ఆయన తెలిపారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు నిబంధనల మేరకు చేపడుతున్నాం : కలెక్టర్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కౌంటింగ్ సన్నద్ధతపై చేపడుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ అధికారి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి హాజరై మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేలా నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సిఈఓ విసి నందు కలెక్టరు హాజరై మాట్లాడుతూ కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు విధుల కేటాయింపు కొరకు ఫస్ట్ ర్యాండమైజేషన్ ఈనెల మే26 న, రెండవ రాండమైజేషన్ జూన్ 3 తారీఖున అబ్జర్వర్ సమక్షంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 22 మే బుధవారం నాడు కౌంటింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి మొదటి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేపడుతున్నామని, తగినంత కేంద్ర బలగాలు రావడం జరిగిందని, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రం వద్ద, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణము ఎంట్రీ వద్ద భద్రత ఏర్పాట్లను చేశామని తెలిపారు. 90 సీసీ కెమెరాలు ఏర్పాటుతో, స్ట్రాంగ్ రూము దాని



చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నాలుగో తేదీన సాయంత్రం నాలుగు కల్లా పూర్తయ్యేలా ఏర్పాట్లు చేపడుతున్నామని,ఈవీఎం కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు కూడా ఆలోపు పూర్తి చేస్తామని తదనుగునంగా ఏర్పాట్లు చేస్తున్నామని, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గ పోస్టల్ బ్యాలెట్ 15 టేబుల్ ఏర్పాటుతో 3 రౌండ్లలో పూర్తి చేసేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు వద్ద అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు పరిశీలించేలా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసిఐ, సిఈఓ ఏపీ వారి మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సిఈఓకు వివరించారు.

# డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకానికి కంప్యూటర్ బేస్డ్ స్క్రీనింగ్ పరీక్షలు

## - జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో గెజిట్ నెంబర్ 14/2023 మేరకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకం కొరకు కంప్యూటర్ బేస్డ్ స్క్రీనింగ్ పరీక్షలు ఆబ్జెక్టివ్ తరహాలో చిత్తూరు జిల్లా నందు ఈనెల 25 వ తేదీ నిర్వహించ బడునని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.. డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకానికి మూడు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించబడునని జిల్లా కేంద్రంలో సీతమ్స్ కళాశాల,పూతలపట్టు - వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గంగవరం మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ఉ. 9 గంటల నుండి 11:30 గంటల మధ్య ఆబ్జెక్టివ్ తరహాలో పరీక్షలు నిర్వహించబడునని, అభ్యర్థులు ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల లోపు మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఒక్క క్షణం ఆలస్య మైనా అనుమతించడం జరగదని ఈ విషయాన్ని అభ్యర్థులు అందరూ గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జిల్లా పోలీస్ పరిపాలన కార్యాలయం తనిఖీ : ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ పరిపాలన ప్రధాన కార్యాలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ విహర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన విభాగాలైన ఎస్.బి, డి.సి.ఆర్.బి, ఎలక్షన్ సెల్, ఏవో ఆఫీసు, పరిపాలన సంబంధిత అన్ని విభాగాలను పరిశీలించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది మరింత మెరుగైన పనితీరుతో విధులను మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా పరిపాలన ఎస్పీ వెంకట్రావు, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పల్లెల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు గ్రామాల్లో ఉన్న ప్రజలకు హెచ్చరించారు, గురువారం సి రామాపురం, డి రామాపురం, లోకమతపురం, రామచంద్రాపురం ఎస్టీ కాలనీ గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉందందున బాణసంచా కాల్చడం, సంబరాలు జరుపుకోవడం నిషేధమన్నారు. రామచంద్రపురం మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు, గ్రామాలలో ప్రజలు గుంపులు గుంపులుగా తిరిగితే కఠిన చర్యలు తప్పు అన్నారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ కులశేఖర్, ఏ ఆర్ అడిషనల్ ఎస్పి శ్రీనివాసులు, డీఎస్పీలు శరత్ రాజ్ కుమార్, రవీంద్రారెడ్డి, ఎస్సై చిరంజీవి కేంద్ర బలగాలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయాలి : కమిషనర్ అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్మార్ట్ సిటీ ఎం.డి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఐట్రిపుల్ సి పనులు నెమ్మదిగా నడుస్తున్నాయని, పనులు వేగవంతం చేయాలన్నారు. కచ్చపి ఆర్ట్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ పనులపై వేగవంతం చేసేందుకు దృష్టి సారించాలని, ముఖ్యంగా సిఓసి బిల్డింగ్ పూర్తి చేయడంతో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ప్రజలకి అందుబాటులోకి వస్తుందనే విషయాన్ని



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అదితి సింగ్

గుర్తుంచుకోవాలన్నారు. అలాగే మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు, ఇతర పనుల స్థితి గతులపై చర్చించి పనుల కాంట్రాక్టర్లు వేగవంతంతో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల పనులపై అధికారులు దృషి సారించాలని, ఎప్పటికప్పుడు జరుగుతున్న పనుల వివరాలను తనకు నివేదించాలని కోరారు. ముందుగా పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం స్థానంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవన నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈఈ విజయకుమార్ రెడ్డి, ఏయికాం సంస్థ ప్రతినిధి భాలాజీ, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, మేనేజర్ చిట్టిబాబు, స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## గౌడు మాల పాండురంగ స్వామి సేవలో కలవగుంట భరత్ రెడ్డి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం గౌడమాల గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన అగ్నిగుండం ఉత్సవంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. గౌడమాల గ్రామస్థులు ఈయనకు ఘనంగా స్వాగతం పలికి. పాండురంగ స్వామి దర్శనం ఏర్పాట్లు చేశారు. కలవగుంట భరత్ రెడ్డి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అగ్నిగుండం ఉత్సవంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ఆమందూరు, బండారుపల్లి గ్రామాలలో సిమ్స్ ఆసుపత్రి పింక్ బస్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమందూరు సిహెచ్ఓ కడియాలదీప తెలిపారు. ఈ మేరకు ఆమందూరు గ్రామ సచివాలయం పరిధి బాలకృష్ణాపురం గ్రామంలో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ సాధారణ పరీక్షలు నిర్వహించారు. దీంతో పాటు బీపి,షుగరు ఇతర వ్యాధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల గురించి అవగాహన కలిగించారు .జూన్ 3న ఉదయం ఆమందూరులో మధ్యాహ్నం బండారుపల్లి గ్రామంలో పింక్ బస్ సేవలు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా 30 సంవత్సరాలు పైబడిన యువతులు, మహిళలు ఈ సర్వీస్ లను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దీప కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ గుర్రం జయ చిత్ర తదితరులు సేవలు అందించారు.

# ప్రత్యేక కౌంటర్ స్టిక్కర్ తొలగింపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆలయానికి సమీపంలోని ఓంకార స్వామి మఠం వద్ద పిఆర్ఓ కార్యాలయంతో పాటు 200 రూపాయల ప్రత్యేక టికెట్ల కౌంటర్ ను కూడా ఏర్పాటు చేశారు. అయితే దళారుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తున్న కొందరు అధికారులు టికెట్ కౌంటర్ ను మూసివేసి, పిఆర్ఓ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. దీనిపై విమర్శలు రావడంతో 200 రూపాయల ప్రత్యేక కౌంటర్‌కు సంబంధించిన స్టికర్‌ను తొలగించారు. పిఆర్ఓ కార్యాలయం మాత్రమే ఉంది. ప్రముఖుల పేరుతో దర్శనం కోసం వస్తున్న వారిని దళారులు దర్జాగా తీసుకుని వెళ్లి దర్శనాలు చేయించి వేల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. టికెట్లు కొనుగోలు చేస్తే ఆలయానికి కొంతవరకైనా ఆదాయం వస్తుంది. అయితే కేవలం దళారుల కోసమే 200 రూపాయల ప్రత్యేక కౌంటర్‌ను తొలగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలను దేవస్థానం అధికారులు ఇప్పటికైనా వినిపించుకుంటారా లేక శంఖం పూరించి చెప్పాలో వాయిలింగేశ్వరుడికే తెలియాలి.




# బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత చదరంగ శిక్షణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేట జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5-15 సంవత్సరాలు మధ్య వయసు గల బాల బాలికలకు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఉచిత చందరంగ శిక్షణ ఇవ్వనున్నట్లు ది చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ నిర్వాహకులు అంజూరు బాల సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చివరి రెండు రోజులు చదరంగ పోటీలు నిర్వహించి. విజేతలకు బహు మతులు అంద జేస్తామని ఆయన వివరించారు. శిక్షణకు వచ్చే వారు చందరంగ బోర్డు, కాయిన్స్, 200 పేజీల నోట్స్, పెన్, పెన్సిల్, రెడ్‌పెన్ తీసుకు రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని బాల బాలికలు వినియోగించుకోవాలని కోరారు.